విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 01, ఫిబ్రవరి 2024

రాబోయే ఎన్నికలల్లో పాలక ప్రభుత్వాలను గద్దె దింపుదాం

విశాలాంధ్ర - పాపిలి : బిజెపి పార్టీ అధికారంలోకి రాగానే నల్లధనం వెలికి తీసి పేదలకు పంచుతామని నినాదంతో అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలను ఏమాత్రం పట్టించుకోక పోవడం అంతేకాకుండా గ్యాస్ ధర కేవలం 400 రూపాయలు ఉన్నది ఈరోజు 1200 రూపాయలు పెంచడంతో మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏపీలో వైసీపీ పార్టీ అధికారంలోకి రాకముందు పేదలకు నవరత్నాలు అనే పథకం ద్వారా పేదలకు అనేక పథకాలు ప్రవేశపెడతామని చెప్పడమే తప్ప ఆచరణలో లేదని,నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని పేదవాళ్ల జీవనం చేయాలంటే దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారని కావున రాబోయే ఎన్నికలలో బిజెపి,వైసీపీ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ అన్నారు. బుధవారం పట్టణంలో కరపత్రాలు పంపుతూ ప్రజా పోరాటాలకు విరాళాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని, రోజురోజుకీ మతోన్మాదాన్ని పెంపొందిస్తున్నారే తప్ప ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా భక్తి పేరుతో ప్రజలు మోసం చేస్తున్నారని వారు అన్నారు, ఇతర దేశాలలో ఉన్న నల్లధనాన్ని దేనికి తీసుకొని వచ్చి భారతదేశంలో ఉన్న పౌరులందరికీ అందజేస్తానని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పించి నిరుద్యోగులను ఆదుకుంటానని, ఏపీకి ప్రత్యేక హెూదా ప్రత్యేక ప్యాకేజ్ కల్పించి విభజన హామీలను అమలు చేస్తానని చెప్పి నరేంద్ర మోడీ మోసం చేశారని వారు మండిపడ్డారు, రాష్ట్రంలో కరువు విళయతాండమ ఆడుతుంటే అవేవి పట్టించుకోకుండా రైతులనుకు మోసం చేస్తూ నిర్లక్ష్యం వహిస్తూ ఎన్నికలకు మేం సిద్ధం అంటున్నారే తప్ప రైతన్న అదుపుని ఆలోచన చేయ లేదని రైతుల పట్ల చిన్నచూపు చూస్తున్నారని వారు ఆవేద వ్యక్తం చేశారు, ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి రైతులే సరిగా లేని తన సొంత మండలాన్ని కరుమండలం ప్రకటించి నిరంతరం కరువు కాటకాలతో నియలంగా మారిన డోనె, ప్యాపిలి, మండలాలను కరువు మండల ప్రకటించాలని ఎన్నో ఉద్యమాలు చేపట్టి నియోజవర్గంలోని రైతులందరినీ కలుపుకొని వారి యొక్క గోడును అధికారులు తెలియజేయ దానికి ఆర్డీవో కలవడానికి వచ్చిన వారిపై 12 మంది పైన కేసు పెట్టారు తప్ప డోన్,ప్యాపిలి మండలాలు కరువు మండల ప్రకటించ పోవడం ఏమిటని వారు ఆశ వ్యక్తం చేశారు, కావున ఈ రెండు ప్రభుత్వాలకు బుద్ధి చెప్పే విధంగా ప్రజలు తయారు కావాలని పట్టణంలో కిరాణా దుకాణంలకు, ప్రజలకు కరపత్రాలు అందజేసి ప్రభుత్వ పనితీరును తెలియజేశామని వారు అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మోసపూరిత చర్యలను ప్రజలకు తెలియజేస్తూ రాబోయే కాలంలో ఈ రెండు ప్రభుత్వలను గద్దె దింపాలని రాబోయే ప్రజా ఉద్యమాలకు ఆర్థికంగా ప్రజలు ఆదుకొని ప్రజా ఉద్యమాలకు ఆర్థికంగా బలం చేకూర్చాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సూర్య ప్రతాప్,సిపిఐ పట్టణ కార్యదర్శి పిక్కిలి వెంకటేష్, సిపిఐనాయకులు రామచంద్రుడు, ఆంజనేయులు,నాయకులూ శివ కేశవులు,చంద్ర నాయక్, శశిధర్ రెడ్డి మధు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామ్యూన్ కు ఆత్మీయ వీడ్కోలు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామ్యూన్ కు అధికారులు,ప్రజాప్రతి నిధులు పెద్ద ఎత్తున ఆత్మీయ వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు అందరి సహ కారంతో జిల్లా అభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందించానని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ అన్నారు. కలెక్టరేట్ లోని వైయస్సార్ సెంటినరీ హాలులో ఎన్నికల నేపథ్యంలో బదిలీ అయిన జిల్లా కలెక్టర్ కు ఆత్మీయ వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ వీడ్కోలు సమా వేశంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, మునిసిపల్ ఛైర్పర్సన్ మాబున్నిసా, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, డిఆర్ఓ పుల్లయ్య, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నాయకులు రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జిల్లా ఆవిర్భావ సమయంలో మౌళిక వసతులు, అధికార యంత్రాంగం బలహీనంగా వున్నప్పటికీ నెమ్మదిగా జిల్లా అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేశానన్నారు. విధి నిర్వహణలో తన అనుభూతిని అధికారులు, ఉద్యోగులతో పంచుకున్నారు.హాజరైన ప్రజాప్రతి నిధులు,జిల్లా అధికారులు,మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీఓలు, మండల తాసిల్దా రులు, మండల అభివృద్ధి అధికారులు, ఇతర ఉద్యోగులు కలెక్టర్ ను ఘనంగా సన్మానించారు.

సుప్రీంకోర్టు తీర్పు జగన్ ప్రభుత్వాని కి చెంపపెట్టు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీ నందు వార్డు ఇంచార్జ్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి, నంద్యాల టీడీపీ ఇంచార్జ్ ఎన్ఎండి ఫరూక్, విత్తనాభివృద్ధి మాజీ ఛైర్మన్ ఏవి సుబ్బారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు.ఇంటి ఇంటికి వెళ్లి టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చే సూపర్ సిక్స్పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసుల్లో ఒకటైన ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో జగన్ రెడ్డి ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలిందని, చంద్రబాబు ముందస్తు బెయిల్ రద్దు చేయాలని ప్రభుత్వం వేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు కొట్టివేయడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు.సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలకు ఇప్పటికైన జగన్ రెడ్డి,వైసీపీ నాయకులు సిగ్గుపడాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బాబుల్లా, రామయ్య, బొట్టు వెంకటేశ్వర్లు తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

వెలుగోడు ఎస్.ఐ గా భూపాలుడు

విశాలాంధ్ర - వెలుగోడు : మండలం నూతన ఎస్.ఐ గా భూపాలుడు బుధవారం బాధ్యతలు చేపట్టారు.ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా అధికారులను బదిలీలు చేయడం సర్వసాధారణం. అందులో భాగంగా ఎస్ఐ భూపాలుడు దేవన కొండ నుండి వెలుగోడుకు రాగా, ఇక్కడ పనిచేస్తున్న ఎస్.ఐ వెంకట ప్రసాద్ కడపజిల్లా గాలివిడు కు బదలీ పై వెళ్లారు. అలాగే వెలుగోడు మండల పరిషత్ అధికారి అమానుల్లా కడపకు బదలీ అయ్యారు. ఇక్కడికి ఇంకా ఎవరిని నియమించలేదు. సూపరింటెండెంట్ ఉమ్మర్ కు ఇంచార్జి బాధ్యతలు ఇచ్చారు.

పదవి విరమణ మహెూత్సవంలో శిల్పా కార్తీక్ రెడ్డి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పట్టణంలో ఆర్టీసీ డ్రైవర్ బి.హిదాయతుల్లా పదవి విరమణ మహెూత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఎథిక్స్ కమిటీ చైర్మన్, శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి తనయుడు శ్రీశైల నియోజవర్గ నాయకులు శిల్ప కార్తీక్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈయనకు పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ,మండల నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సుల్తాన్, షఫీ ఉల్లా,విజయ్ చౌదరి,అంజాద్ అలీ,బషీర్ అహ్మద్,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జయహెూ బీసీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని అమ్మవారి శాల లోని వాసవి కళ్యాణ మండపంలో ఫిబ్రవరి 1న జరిగే జయహెూ బిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి జిల్లా బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లానాగరాజు పిలుపునిచ్చారు.బుధవారం పట్టణంలోని బిసి సంఘ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈకార్యక్రమానికి మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు.కావున మండలం లోని బిసి సోదరులందరు ఉదయం 10గంటలకు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో బిసి యాదవ సాధికారక జిల్లా కన్వీనర్ గుర్రప్ప యాదవ్,శ్రీరాములు యాదవ్, వీరభద్రుడు యాదవ్,సుబ్బన్న,బోయవెంకటేష్,రాముడు,ఓబులేసు, పాల్గొన్నారు.

బీజేపీ పట్టణ కార్యదర్శిగా చల్లా మద్దిలేటి



విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల బీజేపీ పట్టణ కార్యదర్శిగా చల్లా మద్దిలేటిని నియమించినట్లు బిజెపి పట్టణ అధ్యక్షులు కశెట్టి చంద్రశేఖర్ పేర్కొన్నారు. నంద్యాల బిజెపి కార్యాలయంలో నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు సమక్షంలో వడ్డెర సంఘానికి చెందిన చల్లా మద్దిలేటిని బిజెపి పట్టణ కార్యదర్శిగా ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయకులు వడ్డెర సంఘం వారితో ఓట్లు వేయించుకుంటారు కానీ పదవులు, సమస్యలు పరిష్కరించరన్నారు.కొద్ది రోజుల క్రితమే బిజెపి పార్టీలో చేరిన నాకు నాయకులు మంచి గుర్తింపునిచ్చారుని, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్,జిల్లా మహిళా మోర్చాఅధ్యక్షురాలు స్వాతి తదితరులు పాల్గొన్నారు.

లారీ బోల్తా డ్రైవర్ మృతి

విశాలాంధ్ర - పాపిలి : మండల పరిధిలోని పోతుదొడ్డి గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై ప్రమాదవశాత్తు లారీ బోల్తా పడి డ్రైవర్ అనంతపూర్ కి చెందిన చాంద్ భాష వయసు 52 అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల మేరకు హైదరాబాదు నుండి అనంతపురం కు ఇనుప కడ్డీల లోడుతో బయలుదేరింది. అయితే పోతు దొడ్డి గ్రామ సమీపంలోకి రాగానే లారీ డివైదర్ను ఢీకొని లారీ బోల్తా పడటముతో డ్రైవర్ చాంద్ భాషా అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని డోన్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రాబోయే ఎన్నికలల్లో నువ్వో నేనో తేల్చుకుందాం

విశాలాంధ్ర - డోన్ రూరల్: రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన కనిపించేది బడి గుడి ఆసుపత్రులలో కాదు గంజాయి మట్కా జూదాలలో అని టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ధర్మారం సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం టీడీపీ కార్యాలయము నుండి పాత బస్టాండ్ వరకు ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. డోన్ ,ప్యాపిలి మండలాల రైతుల కరువు కేక కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నంద్యాల జిల్లా ఇంచార్జి మల్లెల రాజశేఖర్ గౌడ్, సుబ్బారెడ్డిలు మాట్లాడుతూ డోన్ నియోజకవర్గంలో డోన్ మండలం, ప్యాపిలి మండలాలలో రైతులు వేరుశనగ, ఆముదం , కంది ,పత్తి , టమోటా ప్రధాన పంటలు వేస్తారన్నారు.గత 100ఏళ్ళలో ఎన్నడులేని విధంగా 2023సంవత్సరంలో ఖరీఫ్లో తీవ్ర వర్షాబావ పరిస్థితుల కారణంగా రైతులు పెట్టిన పెట్టుబడులు తిరిగిరాక అప్పుల ఊబి లో కూరుకపోయారన్నారు. ప్రభుత్వం డోన్ ,ప్యాపిలి మండలాలు కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.రహదారి విస్తరణ లో భూములు కోల్పోయిన రైతులకు ఎటువంటి నష్టపరిహారం ఇవ్వకుండా పనులు చేయుచున్నారని. రోడ్డు విస్తరణ లో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఎపుడు ఇస్తారో చెప్పాలన్నారు.భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వని పక్షములో రైతులతో పాటు తెలుగుదేశం-జనసేనా పార్టీల తరుపున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వలసల రామకృష్ణ, రాఘవేంద్ర,శ్రీనివాసులు,నంద్యాల నియోజకవర్గటిడిపి సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్ ,రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, రైతు కమిటీ నాయకులు పెద్దపూదేళ్ళ ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర ఈడిగ సాధికార కమిటీ నాయకులు ఆర్.ఈ.నాగరాజు, డోన్ పట్టణ టిడిపి సమన్వయ కమిటీ చైర్మన్ అలా మల్లిఖార్జున రెడ్డి ,సీనియర్ టీడీపీ నాయకులు టి.ఈ.వెంకటనారాయణ గౌడ్, డోన్ పట్టణ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు చక్రపాణి గౌడ్ ,డోన్ మండలం టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎల్ఐసి శ్రీరాములు,డోన్ పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ , క్లస్టర్ ఇంచార్జ్ షరఫ్ మధుసూదన్, జనసేనా బ్రహ్మం గారు, మల్లెంపల్లె ఎస్పీ సుంకన్న,నియోజకవర్గ బీసీ సెల్ కమిటీ నాయకులు వలసల సుధాకర్ గండికోట రామాంజినేయులు ,ప్యాపిలి మండలం తెలుగుయువత అధ్యక్షులు కోదండరాముడు తదితరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధే ధ్యేయం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణాభివృద్ధిలో భాగంగా మున్సిపల్ వార్డులను అభివృద్ది చేయాలన్నదే ధ్యేయమని మున్సిపల్ ఛైర్ పర్సన్ మాబున్నిసా అన్నారు. నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో ఛైర్ పర్సన్ మాబున్నిసా అధ్యక్షతన కమిషనర్ రవిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ బడ్జెట్ సమావేశం నిర్వహించారు. బడ్జెట్ అజెండా లోని అంశాలను మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి వినిపించారు. 2023-24 సంవత్సరంలో మిగులు బడ్జెట్ 45 కోట్ల 29 లక్షలని, దానిని వివిధ పనులకు కేటాయించినట్లు ప్రకటించారు. వాటర్ సప్లైకి పదికోట్ల నలభైరెండు లక్షలు, డ్రైనేజి ఏడు కోట్ల ఇరవై ఐదు లక్షలు, రోడ్లకు తొమ్మిది కోట్ల యాభై ఒక్క లక్ష, స్ట్రీట్ లైట్ కు నాలుగు కోట్ల ఎనిమిది లక్షలు, పార్కులకు ఐదు కోట్ల నలభైమూడు లక్షలు, మార్కెట్లు, పార్కుల నిర్వహణకు ఎనిమిది కోట్ల అరవై ఒక్క లక్షలు కేటాయించామన్నారు. అనంతరం మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. 34 వార్డులో ఏ ఒక్క పని జరగలేదని కౌన్సిలర్ మాబువలి ఆవేదన వ్యక్తం చేశారు. 18వార్డు కౌన్సిలర్ దేశం సులోచన మాట్లాడుతూ టెండర్లు పిలవకుండా పనులు జరుగుతున్నాయని, లక్షలు డ్రా అవుతున్నాయని, ఆ లక్షలు ఎక్కడకు వెళుతున్నాయని నిలదీశారు. శానిటేషన్ వర్కర్స్ కు సరైన నూనె, సబ్బులు ఎందుకు ఇవ్వడం లేదని, బ్లీచింగ్ పౌడర్ గత సంవత్సరం కింద వచ్చిందని, కాని డబ్బులు మాత్రం ప్రతి సంవత్సరం డ్రా చేస్తున్నారని, మున్సిపాల్టీలో లక్షలు డ్రా అవుతుంటే తమరికి తెలియదా అని మున్సిపల్ ఛైర్మన్ ను ప్రశ్నించారు. కొన్ని వార్డుల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉందని పలువురు కౌన్సిలర్లు సభా దృష్టికి తీసుకొచ్చారు .ఈ సమావేశంలో మునిసిపల్ వైస్ చైర్మన్ లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : ఎన్నో ఉద్యమాల ద్వారా సాధించుకున్న అప్రెంటిష్ విధానం రద్దును ఈ ప్రభుత్వం ప్రస్తుత డిఎస్సిలో పునరుద్ధరించడం సరికాదని,వెంటనే ఉపసంహరించుకోవాలని గిరిజన ఉపాధ్యాయ సమాఖ్య జిల్లా అధ్యక్షులు జవహర్ నాయక్ డిమాండ్ చేశారు.ఆత్మకూరు పట్టణంలో ఆయన మాట్లాడుతూ ఎపి ప్రభుత్వం 6100 పోస్టులతో డీఎస్సీ ఇవ్వాలని నిర్ణయించిందని అయితే రెండు సంవత్సరాలపాటు గౌరవ వేతనంతో పనిచేయాలని మొదటి సంవత్సరం 3600 రూపాయలతో రెండవ సంవత్సరం 4500 రూపాయల గౌరవ వేతనంతో పనిచేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరిస్తారని ఆశిస్తే, చివరకు అప్రెంటిస్ విధానాన్ని పునరుద్ధరించారని,ఇది సరైన పద్ధతి కాదని,డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అన్ని సంఘాలు 13 రోజులపాటు పోరాడి సాధించుకున్న అప్రెంటిస్ విధానం రద్దును నేడు రాష్ట్ర ప్రభుత్వం తిరిగి అప్రెంటిస్ విధానాన్ని పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకోవడం మంచిది కాదని,వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో ఉద్యమాలకు సన్నద్ధమవుతామని, ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కులను కాలరాయడం ప్రభుత్వాలకు మంచిది కాదని ఆయన తెలిపారు.

ఒక్క అవకాశంతో.. రాష్ట్రం సర్వనాశనం

విశాలాంధ్ర - కొత్తపల్లి : ఒక్క అవకాశం ఇవ్వండి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతానని అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గిత్త జయ సూర్య అన్నారు. బుధవారం కొత్తపల్లి మండలంలోని ఎర్రమఠం చెంచుగూడెం ముసల మడుగు గ్రామాల్లో బాబు షూరిటీ కార్యక్రమం టిడిపి మండల కన్వీనర్ నారాపురెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతానని రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి మరియు నందికొట్కూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మానిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. అలాగే నియోజకవర్గం టిడిపి హాయంలో తప్ప ప్రస్తుత పరిస్థితుల్లో అభివృద్ధి శూన్యం అన్నారు. కార్యక్రమంలో ,మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి,కన్వీనర్ నారపురెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ లింగస్వామి గౌడ్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి తప్పదు

విశాలాంధ్ర - రుద్రవరం : ఉద్యోగ రీత్యా ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పకుండా లభిస్తుందని ఇది పదవి విరమణ పొందిన వారికి జీవితంలో మరిచిపోని ఘట్టంలో నిలుస్తుందని ఎంఈఓ లు కోటయ్య, లక్ష్మీలు అన్నారు. బుధవారం మండలంలోనికోటకొండ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఉపాధ్యాయుడు జి శివ శంకరుడు పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయనను మండల విద్యాశాఖ అధికారులతో పాటు పలువురుప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పదవీ విరమణ చేసిన శివ శంకరుడు 37 సంవత్సరాలు ఉపాధ్యాయ జీవితం లో ఎందరో విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దారని తదుపరి జీవితమంతా ఆయన ఆరోగ్యంగా ఆనందంగా గడపాలని కోరుతున్నామని పలువురు కోరారు. గ్రామ సర్పంచి వెంకటేష్ మాట్లాడుతూ గ్రామంలో తొలి పదవి విరమణ పొందిన ఉపాధ్యాయునిగా చేరిన మహా గొప్ప వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఎస్టియు రాష్ట్ర సహాధ్యక్షులు ఎస్ చంద్రశేఖర్,నాయకులు టీ.సుబ్బయ్య,హబీబుల్లా, ఉసేనయ్య, యుటిఎఫ్ నాయకులు పి ప్రసాద్, రామకృష్ణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు సుబ్బయ్య, శ్రీనివాసులు, సావిత్రి, నాగలక్ష్మి, ఉమాదేవి, మండలం లోని వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

యువతకు మార్గదర్శకం.. ఆ నలుగురు

బాడీ బిల్డింగ్ పోటీల్లో ప్రతిభ కనబరచిన జమాల్ భాష

విశాలాంధ్ర - నంద్యాల : బాడీ బిల్డింగ్ పోటీల్లో నంద్యాల కు చెందిన జమాల్ భాష ప్రతిభ కనబరచి రెండవ బహుమతి సాధించారు. దీంతో జమాల్ ను ఎస్డిపిఐ నాయకులు ఘనంగా సన్మానించారు. నంద్యాల అసెంబ్లీ ఇన్చార్జ్ ఫాజిల్ దేశాయ్ మాట్లాడుతూ నంద్యాల యువతకు మార్గదర్శకం ఆ నలుగురు స్నేహితులు అని, ఇండియన్ వెల్ నెస్ ఫిట్నెస్ సెంటర్ ఉస్మానిగని (కోచ్), జమాల్ బాషా , ఫయాజ్, అలీలు ఒకరికి ఒకరు స్నేహితుల వల్లే అన్నదమ్ముల వలె సహకరించుకుంటూ తమలో ఉన్న ప్రతిభను చాటి చెబుతూ నంద్యాల యువతకు కూడా ప్రోత్సహిస్తూ ఆదర్శంగా ఉన్నారన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మిస్టర్ క్లాసిక్ బాడీ బిల్డింగ్ 100 కేజీల పోటీలలో మన నంద్యాలకు చెందిన జమాల్ బాషా రెండవ బహుమతి సాధించడం నంద్యాల జిల్లాకు, మన రాష్ట్రానికి గర్వకారణమన్నారు. నంద్యాల జిల్లాలో క్రీడలలో ఎంతో ప్రతిభ ఉన్న క్రీడాకారులకు ప్రభుత్వం తరఫున ఎటువంటి ప్రోత్సాహకాలు, మద్దతు లేకపోవడం, ఒక స్పోర్ట్స్ హబ్ ను ఏర్పాటు చేయడంలో అధికార పక్ష నాయకులు విఫలమైనరని రానున్న రోజుల్లో ప్రతిభ ఉన్న క్రీడాకారులందరిని ప్రోత్సహించి వారికి కావలసిన వసతులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా వచ్చే నెలలో జరిగే మిస్టర్ ఆంధ్ర పోటీలలో కూడా తన ప్రతిభను చాటి జమాల్ బాషా మొదటి బహుమతి గెలుపు పొందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్డిపిఐ నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు కరిముల్లా, మహమ్మద్ అలీ, నంద్యాల అసెంబ్లీ ఉపాధ్యక్షులు మాజీద్ ఖాన్, సెక్రటరీ నూరుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఆస్తులు అమ్ముకొని రాజకీయాల్లోకి వచ్చా

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాజకీయాలపై మక్కువతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి తాను వచ్చానని ఆనాడు ఆస్తులు అమ్ముకొని ఖర్చు పెడుతూ రాజకీయాలు చేస్తున్నామని శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్రరెడ్డి అన్నారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై తన కుటుంబంలోని సభ్యులపై ఓ పత్రికలో తప్పుడు కథనాలు వచ్చాయని వారి దగ్గర ఆధారాలు ఉంటే నిరూపించాలన్నారు.. తాను అక్రమంగా 200 ఎకరాలు ఆర్జించానని వాటి ఆధారాలు చూపిస్తే వాళ్లకే ఇచ్చివేస్తానన్నారు. హైదరాబాదులో నేను 1990 సంవత్సరంలో పుట్టే సమయానికే ఇండ్లు ఉండేదని, హైదరాబాదులో ఫామ్ హౌస్ ఉండేదన్నారు. 2012లో తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చానని, ఉన్న ఆస్తులు అమ్ముకొని ఖర్చుపెట్టి రాజకీయం చేశానని అన్నారు. తాను కొన్నవి, అమ్మినవి అన్ని ఆధారాలతో చూపిస్తానని, వారు చర్చకు సిద్ధమా అని అన్నారు. 2007లో బళ్లారిలో వ్యాపారం చేసేవాణ్ణి అని, 2010లో నంద్యాల హౌసింగ్ కాంట్రాక్టర్గా చేశానని, 2012లో ఉన్న ఆస్తులను అమ్ముకున్నానన్నారు. నేను రాజకీయాల్లోకి రావాలనుకుంటున్నానని తన తండ్రి గంగుల ప్రభాకర్ రెడ్డితో చెప్పినప్పుడు నైతికతతో రాజకీయాలు చేయాలని ఆయన సూచించారని తాను ఆ మార్గంలోనే నడుస్తున్నానన్నారు. మా తాత గంగుల తిమ్మారెడ్డి నుంచి నా వరకు నా కుటుంబంలో ఎక్కడ తప్పు చేయలేదని అన్నారు. మా తల్లి గురించి అవాస్తవాలు రాశారని వారిపై పరువు నష్టం దావా వేస్తున్నానన్నారు. రాజకీయంగా ఎంతైనా విమర్శలు చేయొచ్చు కానీ వ్యక్తిత్వంపై విమర్శలు చేయడం సబబు కాదన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలో బీసీల భూములు లాక్కున్నారని ఆ రోజున నీవు మీ పత్రికలో ఎందుకు కథనాలు రాయలేక పోయావని ప్రశ్నించారు. ఇప్పుడైనా ఆధారాలు చూపిస్తానని రాశే దమ్ముందా అని ఆయన ప్రశ్నించారు. 2012లో యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా ఆళ్లగడ్డ రాజకీయాల్లోకి వచ్చానని, 2017లో మా వ్యక్తిత్వం నచ్చి వైయస్ జగన్మోహన్ రెడ్డి మమ్ములను వారి పార్టీలోకి ఆహ్వానించారన్నారు. నేను ప్రజాక్షేత్రంలో గెలిచాను అన్నారు. మరలా అసత్య కథనాలు రాస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలో నలుగురు వ్యక్తులు దొంగ డాక్యుమెంట్లు సృష్టించి అక్రమాలకు పాల్పడుతున్నారని, మూడు సంఘటనలు జరిగాయని, తన దృష్టికి వచ్చిన వెంటనే నిజా నిజాలు విచారించి రిజిస్ట్రేషన్ లను రద్దు చేయించడం జరిగిందన్నారు. వాటి గురించి మీకు ఆధారాలు ఇస్తానని మీ పత్రికలో ప్రచురిస్తారా అని ప్రశ్నించారు. చౌకబారు వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమన్నారు. ఉయ్యాలవాడ మండలం కొండుపల్లి లో నలుగురు రైతుల పంటలను కాల్చివేసిన ఘటనపై ఎస్పీ దృష్టికి తీసుకెళ్లామని రెండు రోజుల్లో ఈ ఘటనకు కారకులైన వారిని ఎంతటి వారినైనా పోలీసులు శిక్షించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద నలుగురు రైతులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, మాదం చెన్నయ్య లు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి గారు... రైతులకు నష్టపరిహారం ఎప్పుడయ్యా...?

విశాలాంధ్ర - నందవరం : రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్లో నష్టపోయిన పంటలను ఆదుకునేందుకు జిల్లాలో పలు మండలాలను ప్రకటించడం జరిగిందని, ఇప్పటివరకు ఏ ఒక్క మండలాలలో నష్టపరిహారం చెల్లించలేదని రైతు సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి పంపన్న గౌడ్,సీపీఐ నాయకులు, విజేంద్ర అన్నారు. బుధవారం నందవరం తహశీల్దార్ కార్యాలయం ముందు సీపీఐ,ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఖరీఫ్ సీజన్లో సరైన వర్షాలు లేక రైతులు వేసిన పంటలు చేతికి రాక పొలాల్లోనే ఎండిపోయాయన్నారు. రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో అనేక మండలాల్లో కరువు మండలాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. కానీ ఇంతవరకు ఏ ఒక్క రైతు కూడా నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. జిల్లాలో ఉల్లి సాగు విపరీతంగా వేయడం జరిగిందని ఉల్లి చేతికి వచ్చినప్పటికీ ధర లేక రైతు పొలంలోనే వదిలేయడం జరుగుతుందని కాబట్టి ప్రభుత్వం జోక్యం చేసుకుని ఉల్లి రైతులకు ధరలను కల్పించాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గిడ్డయ్య,రైతు సంఘం తాలూకా కార్యదర్శి శాంతన్న రైతులు మద్దిలేటి, తాయన్న, హనుమంతు, ముని, నాగేష్, పాల్గొన్నారు.

రోడ్డుపై రోడ్డు వేసి ప్రజాధనం దుర్వినియోగం

విశాలాంధ్ర - కర్నూలు : ప్రజలు దోమలతో సతమతమవుతుంటే మరోవైపు మునిసిపల్ కార్మికులు వేతనాలు ఇవ్వాలని నిరాహార దీక్షలు చేస్తున్న పట్టించుకోని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అనేక ప్రాంతాలలో అధ్వానంగా గుంతలు గుంతలు గా ఉన్న చోట సిసి రోడ్లు వేయకుండా బాగా ఉన్న రోడ్ల వాటిపైన మళ్లీ రోడ్డు వేసి ప్రజాధనానికి దుర్వినియోగానికి పాల్పడటం జరుగుతుంది. కావున మున్సిపల్ కమిషనర్ తక్షణమే ఈ పనిని నిలుపుదల చేసి ఎక్కడైతే రోడ్లు లేవు ఆ ప్రాంతాలలో సిసి రోడ్లను ఏర్పాటు చేయాలని ఈ పనికి పురమా యించిన అధికారుల పైన కాంట్రాక్టర్ల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీగా డిమాండ్ చేశారు. ఈ పనిని పరిశీలించిన వారి లో సిపిఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి,నగర సహాయ కార్యదర్శి సి.మహేష్ ,నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు,సిపిఐ నగర నాయకులు రామ చంద్ర,రసూల్,తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి ఓట్లు వేయించండి.. డబ్బులు ఇస్తాం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : 2024 ఎన్నికలలో వైసీపీ అభ్యర్థులకు ఓట్లు వేయిస్తే మీ అకౌంట్లో 20వేలు వేస్తామని వాలెంటీర్లకు వైసీపీ నుండి మెసేజ్లు వస్తున్నట్లు తెలుస్తుంది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలెంటీర్ను నియమించారు. వాలెంటీర్ ద్వారానే ప్రభుత్వం అన్ని పనులు చేయించుకుంటుంది.వాలెంటీర్ల ద్వారా ప్రతి ఇంటికి సామాజిక పెన్షన్లు పంపిణీ చేయిస్తుండంతో గ్రామాల్లో సర్పంచ్లు, ఎమ్మెల్యేల కంటే వాలెంటీర్లదే పై చేయిగా మారింది. జనవరి 1 నుండి ప్రభుత్వం చేపట్టిన కులగణన కూడా వాలెంటీర్లే ఎక్కువ శాతం నిర్వహిస్తున్నారు.వాలెంటీర్లకు తమకు కేటాయించిన 50 ఇండ్లలో వారికి ఎవరు ఏపార్టీకి చెందిన వారు, ఎవరు ప్రభుత్వం నుండి లబ్ధిపొందుతున్నారు,ఎటువంటి లబ్ధి పొందుతున్నారు అన్న విషయం తెలుస్తుంది. ఇదే అదనుగా బావించి ప్రభుత్వం వాలెంటీర్లను ఉపయోగిం చుకొని రాబోయో ఎన్నికల్లో లబ్ధిపొందాలనే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తుంది.దీంతో రాబోయో ఎన్నికలలో వాలెంటీర్ల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. వాలెంటీర్లు ఎన్నికల్లో సహకరిస్తే వారి అకౌంట్లో ఎన్నికల అనంతరం 20వేలు వేస్తామని వైసీపీ ఆశ చూపిస్తుందనే పుకార్లు ఉన్నాయి.ఇప్పటికే వాలెంటీర్లకు ఈవిషయం వైసీపీ నాయకుల ద్వారా, ప్రజాప్రతినిధుల ద్వారా వారికి చేరవేసినట్లు తెలుస్తుంది.వైసీపీ ఎన్నికలకు సిద్ధం అనే నినాదంతో ముందుకు పోతుంది.ఎన్నికలు దగ్గర పడుతుండటంతో వైసీపీ రాబోయో ఎన్నికలో ఎలాగైన విజ యం సాధించాలనే పట్టుదలతో అనేక రకాల ఎత్తులు వేస్తుంది. ఎత్తుల్లో భాగంగానే వాలెంటర్ల ద్వారా లబ్ధిపొందాలనే కుయుక్తులతో వైసీపీ వాలెంటీర్లను రంగంలోకి దింపనున్నట్లు తెలుస్తుంది.

బడుగు,బలహీన వర్గాల పక్షాన నిలిచే పత్రిక విశాలాంధ్ర

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ ఎన్.రసూల్

విశాలాంధ్ర - కోడుమూరు : పేద బడుగు బలహీన వర్గాల పక్షాన నిలిచే పత్రిక విశాలాంధ్ర పత్రిక అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అన్నారు.బుధవారం కోడుమూరు పట్టణంలో విశాలాంధ్ర దినపత్రిక సంవత్సరపు చందాల సేకరణలో భాగంగా ఎస్ఎన్ రసూల్,జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ,మండల కార్యదర్శి రాజు,విశాలాంధ్ర విలేకరి సతీష్ లతో కలిసి 30 దినపత్రికలకు సంవత్సరం చందాలు సేకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాలాంధ్ర యువత పెడదారి పట్టకుండా మార్గం చూపే పత్రిక అన్నారు. ముఖ్యంగా మహిళలు రైతులు కార్మికులకు అండగా నిలిచే పత్రిక అని కొనియాడారు.ఏ పార్టీకో ఏ వర్గానికో కొమ్ముకాకుండా నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే దమ్మున్న పత్రిక విశాలాంధ్ర అన్నారు. సమాజంలో నానాటికి విలువలు దిగజారి పోతున్న తరుణంలో ఆ విలువలను నిలిపేందుకు కృషి చేస్తున్న పత్రిక విశాలాంధ్ర అని పేర్కొన్నారు. ఎంతో చరిత్ర కలిగిన పత్రికలో సి రాఘవాచారి గారు ఈడుపుగంటి నాగేశ్వరరావు గారు వంటి మహా ఉద్దండులు పనిచేసిన పత్రిక విశాలాంధ్రనే అని కొనియాడారు.

ప్రజాసేవ చేయడమే లక్ష్యం

విశాలాంధ్ర - హొళగుంద : నేను పేద మనిషిగ ప్రజాసేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని రాష్ట్రంలో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని చేయడానికి వైకాపా, కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులకు ఆలూరు నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ బి.విరుపాక్షి పిలుపునిచ్చారు. బుధవారం అట్టహాసంగా వైకాపా కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం వైకాపా మండల కన్వీనర్ ఎం షఫీ ఉల్లా అధ్యక్షతనలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విరుపాక్షి మాట్లాడుతూ వైకాపా కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉండి అండగ ఉంటానని ఎవరు అధైర్య పడవద్దన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి మీ ముందుకు వచ్చానని, ప్రజలకు సేవా చేయడానికి వచ్చానే తప్ప డబ్బు సంపాదించడానికి రాలేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మండల వైకాపా కన్వీనర్ ఎం షఫీ ఉల్లా ,వైకాపా నాయకులు ఈసా, శేషప్ప, పంప, అనుమప్ప, రఫీక్, వెంకటేష్ యాదవ్, బి వెంకటేష్, జూటూరు మారయ్య, జనార్ధన నాయుడు, దొడ్డ బసప్ప, కంచప్ప, దర్గప్ప ఎంపీటీసీలు మల్లికార్జున , మల్లికార్జునఉరుకుందప్ప, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిబిరాన్ని ప్రారంభించిన గౌరీ చరిత రెడ్డి

విశాలాంధ్ర - కల్లూరు : కల్లూరు మండలం చెట్లమల్లాపురం గ్రామం లో కిమ్స్ హాస్పిటల్ 'గ్రామటీడీపీ నాయకుడు తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిభిరం లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి శ్రీమతి గౌరు చరిత రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వాకటి మాదేశ్, ఉలిందకొండ ఇవి రమణ, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేశ్ గౌడ్,పాణ్యం తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్,కల్లూరు అర్బన్ నాయకులు కురువ ధనుంజయ, కలాం,ఇద్దం శ్రీకాంత్, మహేంద్ర, దొడ్డిపాడు మహబూబ్ బాషా,సయ్యద్ ఖాసిం,చెట్లమల్లపురం గ్రామ నాయకులు శీను, సోమేశ్వరయ్య,వీరేశ్, కిమ్స్ హాస్పిటల్ డాక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

డ్రాయింగ్ పోటీలలో ప్రతిభ

విశాలాంధ్ర - కోసిగి : మండల పరిధిలోని జంపాపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో చదువుతున్న విద్యార్థులు డ్రాయింగ్ ఆర్ట్ పోటీలు మంచి ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందే నవాజ్,డ్రాయింగ్ ఉపాధ్యాయుడు అక్బర్ భాషలు తెలిపారు.బుధవారం వారు మాట్లాడుతూ గతంలో రంగోత్సవ్ సెలబ్రేషన్స్ ముంబై వారు నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినిలకు ఆ సంస్థ నుండి10 గోల్డ్ మెడల్స్,10 సిల్వర్ మెడల్స్, ఒక మెమొంటో రావడం జరిగిందన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం చేత మెమొంటోస్, మెడల్స్ పంపిణీ చేశామన్నారు.ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల చైర్మన్ భాష,గ్రామస్తులు,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ప్రజలకు అందుబాటులో జనరిక్ మందులు

విశాలాంధ్ర-కౌతాళం : కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఆర్థికంగా ఆదుకోవాలని ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా జనరిక్ మందులను అందుబాటులోకి తెచ్చిందని కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ మహబూబ్ బాషా అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కౌతాళం లోని సహకార సంఘం కార్యాలయంలో జనరిక్ మందుల దుకాణాలను ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా మేనేజర్ మహబూబ్ బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ మందులను 50 శాతం నుండి 90% వరకు డిస్కౌంట్ ద్వారా ప్రజలకు సరఫరా చేయడం జరుగుతుందని వివరించారు.సహకార సంఘం అధ్యక్షులు దాట్లకృష్ణంరాజు, ఉరుకుంద ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ నాగరాజు గౌడ్, వీరసేనారెడ్డి ,వీరభద్ర గౌడ్, వై సిపి మండల కన్వీనర్ ప్రహల్లాద చారి, దాట్ల సుబ్బరాజు,ఏకాంబరెడ్డి,రాఘవేందర్ రెడ్డి,స్థానికసిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు తమ్ముళ్ళలలో ఆయోమయం..

డోన్ బరిలో నిలిచేది ఏవరూ కోట్ల..కేఈ..దర్మారం నా..!

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : డోన్ .....ఉమ్మడి కర్నూలు జిల్లాలో డోన్ నియోజకవర్గంకు ఒక ప్రత్యేక ఉంది. ఎన్నికలు జరిగితే జిల్లాలో ప్రత్యేకంగా డోన్ నియోజకవర్గం గురించే చర్చ జరుగుతుంది. ఒకప్పుడు ఇక్కడ ఫ్యాక్షన్కు పెట్టింది పేరు. ఈ నియోజకవర్గం లో పార్టీలు ఏవైనా కేఈ - కోట్ల వర్గాల మధ్యనే పోటీ జరుగుతుంది. టీడీపీ ఆవిర్భావంకు ముందు నుండి కూడా ఒకే పార్టీలో ఉన్నా కేఈ- కోట్ల వర్గాలు నువ్వానేనా అన్న విధంగా పోటీ జరుతుంది.1978 నుండి ఈ నియోజకవర్గం లో2004 వరకు కేఈ కుటుంబానిదే హవా కొనసాగింది. 2004లో అనూహ్యంగా బరిలో నిలిచిన కోట్ల సుజాతమ్మ అప్పటి మంత్రి కేఈ ప్రభాకర్పై విజయం సాధించారు. 2009లో కేఈ క్రిష్ణమూర్తి బరిలో నిలిచి విజయం సాధించారు. డోన్లో కేఈ క్రిష్ణమూర్తికి ఓటమి లేని నాయకులుడుగా మిగిలిపోయారు. 2014,2019లో వైసీపీ ఆవిర్భావం తరువాత బుగ్గన రాజేంద్రనాద్రెడ్డిపై కేఈ ప్రతాప్ బరిలో నిలిచి ఓటమిపాలైనారు. బుగ్గన వైసీపీ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పని చేస్తున్నారు. ఆసెంబ్లీలో టీడీపీని టార్గెట్ చేస్తూ పిట్టకధలు చెపుతూ విమర్శనాస్త్రాలు సందించడంలో ఆయన దిట్ట. దీంతో టీడీపీ నేత చంద్రబాబునాయుడు ఎలాగైనా డోన్లో బుగ్గను ఓడించాలనే పట్టుదల నెలకొంది. డోన్ నియోజకవర్గంలో టీడీపీ ఇన్చార్జిగా ఉన్న ప్రతాప్ రాజకీయాలకు దూరంగా ఉండటంతో ఇక్కడ కార్యకర్తలకు ఎవరూ అండ లేకుండా పోయింది. మున్సిపాలిటీ, స్థానిక సంస్థల ఎన్నికలలో వైసీపీ అత్యధిక స్థానాల్లో ఏకగ్రీవంగా విజయం సాధించింది. అధినేత చంద్రబాబు నాయుడు డోన్ నియోజకవర్గం వచ్చిన సందర్భంగా దర్మారం సుబ్బారెడ్డిని డోన్ ఇన్చార్జిగా ప్రకటించారు. బుగ్గనకు సరైన ఆరడుగుల బుల్లెట్ను రంగంలోకి దింపుతున్నట్లు చంద్రబాబునాయుడు ప్రకటించారు. నాటి నుండి దర్మారం సుబ్బారెడ్డి నియోజకవర్గంలోని బేతంచెర్ల మున్సిపాలిటి ఎన్నికలతో పాటు పార్టీ కార్యక్రమాలు, లోకేష్ యువగళం పాదయాత్ర తదితర కార్యక్రమాలు నిర్వహిస్తూ నిత్యం ప్రజల్లో మమేకమైనాడు.డోన్ నుండి రంగంలోకి దిగాలని మాజీమంత్రి కేఈ ప్రభాకర్పై పార్టీలోని కొందరు నేతలు, కార్యకర్తలు వత్తిడి తీసుకురావడం జరుగుతుంది.అదిష్టానం అవకాశం ఇస్తే డోన్ నుండి పోటీ చేయానికి సిద్దంగా ఉన్నానని మాజీ మంత్రి ప్రబాకర్ ఇప్పటికే ప్రకటించి ఉన్నారు. 2024 ఎన్నికలు సమీపిస్తుండటంతో డోన్ అభ్యర్థిపై రకరకాల పుకార్లు వస్తున్నాయి. డోన్ నుండి కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయసూర్యప్రకాష్రెడ్డి బరిలో నిలుస్తారని జిల్లాలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. వైసీపీ మంత్రి వర్గలో నెంబరు - 2గా ఉన్న ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాద్రెడ్డిపై సూర్యప్రకాష్రెడ్డి అయితే ఇటు కోట్ల- కేఈ కుటుంబాలు కలసి పనిచేస్తే గెలుపు సులువైతుందనే ప్రచారం జరుగుతుంది. చంద్రబాబునాయుడు ఇదేం ఖర్మ రాష్ట్రంకు అనే కార్యక్రమంకు వచ్చిన సందర్భంగా దర్మారం సుబ్బారెడ్డిని ఇన్చార్జిగా ప్రకటించడం వలన ఆయనే అభ్యర్థి అన్న విషయం ప్రచారంలో ఉంది. ఎన్నికలు సమీపిస్తుంటంతో డోన్ అభ్యర్థి ఎవరు అన్న దానిపై కార్యకర్తలు,నాయకులు అయోమయంలో ఉన్నారు.రోజు కోక పుకార్లు రావడంతో డోన్ బరిలో నిలిచేది ఎవరూ..? కోట్లనా - దర్మారం మా అనే దాని పై అదిష్టానం నిర్ణయం పై ఆదార పడిఉంటుంది.చంద్రబాబునాయుడు కుటుంబానికి ఒకటే సీటు అని చెప్పడంతో ఎవరు ఎక్కడి నుండి పోటీ చేస్తారో తెలియని అయోమయం నెలకొంది. ఇప్పటికే కేఈ కుటుంబం నుండి పతికొండలో కేఈ శ్యాంబాబు బరిలో ఉన్నారు. ఆలూరు నుండి కోట్ల సుజాతమ్మ పేర్లు ప్రముఖంగా వినిపిస్తుండగా కోట్ల కుటుంబానికి ఆలూరు ఇస్తారా లేక డోన్ ఇస్తారా అనేది ప్రశ్నార్థంగా మారింది. కోట్ల సూర్యప్రకాష్రెడ్డికి డోన్ ఇస్తే సుజాతమ్మ పరిస్థితి ఏమిటి, అక్కడ ఎవరు నిలుస్తారు.ఒక వేళ రెండు సీట్లు ఇస్తే తెలుగుదేశం పార్టీ కుటుంబానికి ఒకటే సీటు అన్న నినాదం బెడిసి కొట్టి,కర్నూలులో కేఈ కుటుంబం,అనంతపురంలో జేసీ, పరిటాల కుటుంబం పరిస్థితి ఏమిటి అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతాయి. డోన్ నుండి ఇన్చార్జి దర్మారం సుబ్బారెడ్డికి లేదా కోట్ల జయసూర్యప్రకాష్రెడ్డి, కేఈ ప్రబాకర్లలో ఎవరికి సీటు కేటాయిస్తారో టీడీపీ అదిష్టానం కార్యకర్తల్లో, నాయకుల్లో అయోమయం తెరదింపేందుకు ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది.

టిడ్కో ఇల్లు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర - కల్లూరు : టిడ్కో ఇళ్ళు పంపిణి చెయ్యాలని సీపీఐ సీనియర్ నాయకులు జగన్నాథం కోరారు.బుధవారం కల్లూరు ఏరియా వార్డుల సమితి సమావేశం ఈరోజు రామచంద్ర నగర్ శాఖలో జరిగింది.ఈ సమావేశానికి సిపిఐ పార్టీ నగర సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కె.జగన్నాథం మాట్లాడుతూ నగరంలో చాలామంది పేదవారు ఇంటి అద్దె కట్టకో లేక ఇబ్బంది పడుతున్నారన్నారు.అందులో భాగంగానే రూపాయి రూపాయి కష్టపడిన టిడ్కో ఇల్లు వసుందన్న ఆశతో డబ్బులు చెల్లించారు.వారికి ఇంతవరకు ఏమాత్రం ఇల్లు సరిగా చూపించకపోగా, వారిని నానా ఇబ్బందులు పెడుతున్నారు. టిడ్కో ఇళ్లకు కోసం డబ్బులు కట్టి సుమారు సంవత్సరాలు అయినా ఇంతవరకు లబ్ధిదారులకు ఇవ్వకపోవడం సిగ్గుచేట న్నారు.పేదవాడి ఇంటికల నెరవేరాలని, నెరవేరుస్తామని మన సీఎం మాట ఇచ్చారు కానీ ఇప్పుడు పేదవాడి ఇంటి కల కలగానే ఉండిన్నారు. సీఎం ఏమాత్రం పట్టించుకోకపోగా ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలంటే పోలీస్ వారి చేత అరెస్టులు చేయించడం జరుగుతుందని విమర్శించారు. టిట్కో ఇళ్లను తక్షణమే లబ్ధిదారులకు స్వాధీనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నగర సహాయ కార్యదర్శి సి.మహేష్ నగర కార్యవర్గ సభ్యుడు నాగరాజుగారు,కస్తూరి శాఖ సెక్రెటరీ ఖాజా, మున్ని, ముజఫర్ నగర్ రవియా, షరీఫ్ నగర్ రాములమ్మ,విజయ, హుస్సేన్,రవి,రామాచారి మొదలగు వారు పాల్గొన్నారు.

అభివృద్ధిపై చర్చకు సిద్ధమా... ఎమ్మెల్యే సవాల్

విశాలాంధ్ర - పత్తికొండ : తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని హొసూరు గ్రామంలో 10 కోట్ల రూపాయలతో పూర్తిచేసిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ 7.20 కోట్లతో హొసూర్ నుండి మొలగవల్లి వరకు నూతన తారు రోడ్డు,రూ 41.60 లక్షలతో నిర్మించిన రెండు విలేజ్ హెల్త్ క్లినిక్ లు, రూ 48.00 లక్షలతో నిర్మించిన రెండు రైతు భరోసా కేంద్రాలు, జల జీవన్ మిషన్ కింద 74 లక్షలతో పూర్తయిన ఇంటింటికి కులాయి పనులను,60,000 నీటి సామర్థ్యం కలిగిన ఒక మంచినీటి ట్యాంకును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 28న పత్తికొండకు వచ్చిన చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేలపై అసత్య ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధి పై తెదేపా నాయకులు చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. మూడుసార్లు ముఖ్యమంత్రి గా చేశానని చెప్పుకుంటున్న పెద్దమనిషి పత్తికొండ సభలో స్థానిక నాయకులు ఇచ్చిన స్క్రిప్ట్ చూసి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అనంతరం అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు తిక్కన్న కుటుంబానికి 7 లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగప్ప, ఎంపీపీ నారాయణదాసు, జడ్పిటిసి ఉరుకుందమ్మ,ఎంపీటీసీ నెట్టేకల్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు, మాజీ సర్పంచ్ సోమశేఖర్, మండల కన్వీనర్ కారం నాగరాజు, స్థానిక నాయకులు మోహన్ కృష్ణ, బనగాని శ్రీనివాసులు, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో కిరాణా షాపు దగ్ధం

విశాలాంధ్ర - ఆస్పరి : మండల పరిధిలోని హలిగేర గ్రామంలో మంగళవారం రాత్రి ఒకటిన్నర గంటల సమయంలో కిరాణా షాపు నుండి అకస్మాత్తుగా మంటలు చెలరేగి కిరాణా షాపు మొత్తం అగ్నికి ఆహుతి అయింది. బుధవారం గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు తంగరదోన గ్రామానికి చెందిన హరిజన ఈరన్న దాదాపుగా 10 సంవత్సరముల క్రితం అదే గ్రామానికి చెందిన హరిజన సరోసమ్మను వివాహం చేసుకునే హలిగేర గ్రామంలోని జీవనం కొనసాగిస్తున్నాడు. వారి జీవనోపాధి కోసం గ్రామంలో కిరాణా షాప్ పెట్టుకొని జీవిస్తున్నారు. మంగవారం రాత్రి ఒక్కసారిగా కిరాణా షాపు నుండి మంటలు పెద్ద యెత్తున చెలరేగడంతో గమనించిన చుట్టుపక్కల వారు షాప్ యజమాని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు.పత్తికొండ అగ్నిమాపక సిబ్బంది తంగరడోన గ్రామానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. అప్పటికే కిరాణా షాపులో ఉన్న లక్ష రూపాయలు నగదు, రెండు మొబైల్ సెల్ ఫోన్ లు, ఫర్నిచర్, ఫ్రిడ్జ్, రాక్స్, బియ్యం, బ్యాళ్లు, కిరణ సరుకులు, నిత్యవసర సరుకులు, తదితర సామాగ్రి పూర్తిగా కాలిపోవడంతో రూ.5 లక్షల నష్టం వాటిల్లినట్లు షాపు యజమాని హరిజన సరోసమ్మ తెలిపారు.గ్రామ సర్పంచ్ నింగమ్మ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు నాయుడు, వీఆర్వో రాజేశ్వరి సంఘటన స్థలాన్ని పరిశీలించి తాసిల్దార్ కుమారస్వామికి తెలియజేశారు. నిరుపేద కుటుంబమైన హరిజన సరోజమ్మను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

రాబోయో ఎన్నికల్లో వైసీపీ జెండాను ఎగురవేస్తాం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : రాబోయో ఎన్నికల్లో వైసీపీ జెండాను ఎగుర వేస్తాం,అధికారంలోకి మేమే వస్తామని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహ్మద్ పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కెయస్ రఘు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశం ప్రారంభమైన కొద్ది నిముషాలకే వైసీపీ - టీడీపీ మధ్య రసాభాసగా జరిగి అర్ధాంతరంగా సభ ముగిసింది. మున్సిపల్ వైస్ చైర్మన్ డి.నజీర్ అహ్మద్ సమావేశంలో విపక్ష టీడీపీ సభ్యుల నుద్దేశించి మాట్లాడుతూ పట్టణంలో మున్సిపల్ కమీషర్ వేస్తున్న రోడ్ల విషయం పై టీడీపీ మాజీ శాసనసభ్యులు బీవీ జయనాగేశ్వరెడ్డి అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని,టీడీపి సభ్యులుగా మీరే చెప్పాలని సూచిం చారు. దీంతో స్పందించిన టీడీపీ సభ్యులైన దయాసాగర్,రాందాస్ గౌడ్ లు స్పందిస్తూ పట్టణంలో మున్సిపల్ కమీషనర్ నూతనంగా రోడ్లు వేస్తున్నప్పుడు ,అదే రోడ్లపై ప్యాచీలు ఎందుకు వేశారని, వేసిన రోడ్లపై రోడ్డు వేస్తూ ప్రజాధనం వృదా కదా అని ప్రశ్నించారు. అలాగే తమ వార్డులో ప్రజల సౌకర్యార్థం తాగునీటి ట్యాంకును టీడీపీ ప్రభుత్వ హయాంలో వేస్తే , వైసీపీ ప్రభుత్వం ఆ ట్యాంకును తీసి పక్కన పడేసిందని, ఆవిషయం పై ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు చెప్పినా ఫలితం లేదని విమర్శించారు. దీంతో వాదోపవాదాలు జరుగుతున్న సమయంలో మరోసారి అధికారం లోకి మేమే వస్తాం అని వైస్ చైర్మన్ డి.నజీర్ అహ్మద్ అనడం తో కౌన్సిల్ సమావేశం లో రాజకీయాలు చేస్తున్నారని టీడీపీ సభ్యులు ఆరోపించడంతో వాగ్వివాదం చోటు చేసుకుంది.చైర్మెన్ డాక్టర్ కెయస్ రఘు కౌన్సిల్ సమావేశం ను అర్ధాంతరంగా ముగించారు. దీంతో విపక్ష టీడీపీ సభ్యులు కార్యాలయం ముందు బైఠాయించి నిరసన చేపట్టారు.

వాహన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రోడ్ల పైన వాహనాలు నడిపేవారు వాహన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు.బుధవారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవల సందర్భంగా కలెక్టరేట్ నుండి సి క్యాంపు సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ డాక్టర్.జి.సృజన జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన మాట్లాడుతూ రోడ్ల పైన వాహనాలు నడిపేవారు వాహన చట్టాలపై ఖచ్చితముగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రోడ్ల పైన వాహన ప్రమాదాలను నివారించుట కొరకే రాష్ట్ర ప్రభుత్వం జనవరి 20వ తారీకు నుండి ఫిబ్రవరి 19వ తారీకు వరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను నిర్వహిస్తుందన్నారు. కలెక్టరేట్ నుండి సి క్యాంపు వరకు అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. రోడ్లపై వాహనాలు నడిపే వారిలో ఎక్కువ శాతం యువతకే ఫైన్ లు పడుతున్నాయి అని అన్నారు.యువత 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే డ్రైవింగ్ లైసెన్స్ పొందవలసి ఉంటుంది. యువత వాహన చట్టాల నియమాలు పాటిస్తూ క్షేమంగా గమ్యానికి చేరుకోవాలని వాహన చట్టాలను గురించి ఇతరులకు కూడా అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే ర్యాలీని నిర్వహించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.డిటిసి శ్రీధర్ మాట్లాడుతూ ముందుగా మాసోత్సవాల షెడ్యూల్ను వివరించారు.ఈకార్యక్రమంలో ఆర్టీవో రమేష్, ట్రాఫిక్ డిఎస్పి నాగభూషణం, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ,డ్రైవింగ్ స్కూల్స్ , ఆటో రిక్షా,టాక్సీ , ప్రైవేటు బస్సుల, లారీల డ్రైవర్లు, వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం పొందిన ప్రతి ఒక్కరూ నమ్మకంగా పనిచేయాలి

విశాలాంధ్ర - బ్యూరో కర్నూలు : కొత్తగా ఉద్యోగంలో చేరే ప్రతి ఒక్కరూ ఆ కంపెనీకి నమ్మకంగా పనిచేయాలని కర్నూలు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. బుధవారం నగరంలోని మౌర్య ఇన్లో నూతనంగా ఉద్యోగాలు పొందిన యువతీ, యువకులు ఆయన చేతుల మీదుగా అపాయింట్మెంట్ లెటర్స్ అందజేశారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీన తన ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా ద్వారా దాదాపు 400 మంది ఉద్యోగాలకు ఎంపికవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఒక్కరికి ఉద్యోగం వచ్చినా ఆకుటుంబం మొత్తం బాగుపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి ఒక గుర్తింపు సంపాదించుకోవాలని సూచించారు. వేతనం తక్కువ, ఎక్కువ అనే తేడా లేకుండా పనిచేయాలని.. అనుభవం ఆధారంగా వేతనాలు పెరుగుతాయన్నారు. మంచి నాయకుడు, మంచి ప్రభుత్వం ఉంటే యువత భవిష్యత్తు బాగుంటుందన్నారు. తాను గెలిచిన తర్వాత కర్నూలుకు పరిశ్రమలు తీసుకొస్తానని చెప్పారు. టిడిపి, జనసేన ప్రభుత్వంలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో శివ ప్రసాద్, జనార్ధన్, ఈశ్వర్, మంజునాథ్, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

టీడీపీ నేత నరవ రమాకాంతరెడ్డి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలో వాటర్ మిలన్ సాగు చేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం గ్రామ శివారుల్లోని రైతులు శ్రీనివాసులు, క్రాంతికుమార్ కు చెందిన వాటర్ మిలన్ పొలాలను టీడీపీ ఆధ్వర్యంలో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మీ సేవ ఆంజనేయులు, చిన్నకడబూరు నరసన్న, హనుమంతు, జయపాల్, నరశింహులు, బాబు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, గురువారం 01, ఫిబ్రవరి 2024

వెంకమ్మ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-పత్తికొండ: స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా వెంకమ్మ చేసిన సేవలు మరువలేనివని ఎంఈఓ లు మస్తాన్ వలి, రమేష్, రంగస్వామిలు పేర్కొన్నారు. బుధవారం వెంకమ్మ పదవి విరమణ వీడ్కోలు సభ పాఠశాల ఆవరణంలోభ్రమరాంబ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయ బృందం, బంధుమిత్రులు పూల దండలు,శాలు వాలతో వెంకమ్మ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది, పవిత్రమైనదని ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులను తీర్చి దిద్దిన ఘనత ఆమెకు దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీరేశప్ప, ప్రధానోపాధ్యాయులు మాలతి,సరోజ,ప్రసాద్ బాబు,సత్య నారాయణ, ఉపాధ్యాయులు ,విద్యార్థినిలు పాల్గొన్నారు.

చేతనైతే సేవాకార్యక్రమాలను చేయండి

- చేసే వారిని వమర్శించకండి
- ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి

విశాలాంధ్ర - నంద్యాల : చేతనైతే సేవాకార్యక్రమాలను చేసి ప్రజలకు దగ్గర కావాలి కానీ, చేసే వారిని విమర్శించే కుసంస్కారన్ని విడనాడాలని ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి హితవు పలికారు. శిల్పా సేవాసమితి ఆద్వర్యంలో గత 25 సంవత్సరాల నుండి నిరంతరాయంగా ప్రజలకు సేవాకార్యక్రమాలను చేపడుతున్నామని, చేతనైతే సేవాకార్యక్రమాలను చేయాలేగాని చేసే వారిని వమర్శించడం ఎంత వరకు సబబో చెప్పాలన్నారు. శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ద్వారా 185 మంది పేదింటి అక్కాచెల్లెమ్మలకు 25 లక్షల 65వేల రూపాయాల

రుణాలను ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, బ్యాంక్ చైర్మన్ నాగిని రవిసింగారెడ్డి చేతులమీదుగా అందజేశారు. అలాగే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నందు శిక్షణ పొందిన మహిళలకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ తన తండ్రి, మాజీ మంత్రి శిల్పామోహన్రెడ్డి చిన్న స్థాయి నుండి కష్టాల నుండి వచ్చిన వారని, అటువంటి వారికి పేదల కష్టాలు తెలుసన్నారు. అందువల్లనే తన వంతుగా శిల్పా సేవాసమితిని స్థాపించి 25 సంవత్సరాలుగా నిరంతరాయంగా సేవాకార్యక్రమాలను చేపడుతున్నామని తమ సేవాకార్యక్రమాలను విమర్శించే కోటీశ్వరులు, నవాబులు, ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్నవారు పేదల కోసం చిల్లిగవ్వకూడా వెచ్చించరని, ఎటువంటి లాభాపేక్షలేకుండా తాము సేవా కార్యక్రమాలు చేస్తుంటే విమర్శించడంపై వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. రానున్న ఎన్నికల్లో తనకు ఓట్లు వేసి గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ హరిలీల, సిబ్బంది పాల్గొన్నారు.

ఉలిందకొండ ఎస్సైగా ఎం.నరేష్

విశాలాంధ్ర - కల్లూరు : ఉలిందకొండ ఎస్సైగా ఎం నరేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు మండల పరిధిలోని ఉలిందకొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సి నల్లప్ప సిఐగా పదోన్నతి పొంది వెళ్లడంతో నంద్యాల జిల్లాలో విఆర్ నుండి ఉలిందకొండ ఎస్సైగా సాధారణ బదిలీలో ఎం.నరేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవలందిస్తానని ఏమైనా సమస్యలు ఉత్పన్నమైనప్పుడు ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తే తగు చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సైకి స్టేషన్ సిబ్బంది పూలమాలలు బొకేలు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అలాగే సాయంత్రం స్టేషన్ ఆవరణంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో సిఐగా పదోన్నతి పొందిన నల్లప్పను పోలీస్ సిబ్బంది స్థానిక నాయకులు కార్యకర్తలు ఆయన అభిమానులు పెద్ద ఎత్తున సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. సీఐ నల్లప్ప మాట్లాడుతూ తాను ఎక్కడున్నా ప్రజలకు సేవలు అందిస్తానని తన సహాయ సహకారాలు కోరి వచ్చిన వారికి ఎప్పుడు ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది ఆయా గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలను ప్రశాంతంగా జరుపుకోవాలి

విశాలాంధ్ర - హొళగుంద : వచ్చే సార్వత్రిక అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన జి.పెద్దయ్య నాయుడు కోరారు. పోలీస్ స్టేషన్లో బుధవారం ఆయన మాట్లాడుతూ చట్టం ప్రకారం తాము నడుచుకుంటామని ఎవరు చట్టానికి అతీతులు కారని గ్రామాలు ఎవరు అలజడి సృష్టించిన,ఘర్షణలకు పాల్పడిన చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.రౌడీషీటర్ల పై కఠినంగా వ్యవహరిస్తామని సరిహద్దు మండలం అయినందున కర్ణాటక సారా రాకుండా పోస్టులు ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామన్నారు .మండల ప్రజలు మంచివారని పోలీసులు ప్రజలతో మర్యాదతో నడుచుకోవాలని కోరారు. ప్రజాసమస్యలు ఏమైనా ఉంటే నేరుగా వచ్చి ఫిర్యాదు అని అన్నారు సహకరించాలని విజ్ఞప్తి చేశారు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు మండలం నూతన ఎస్సై పెద్దయ్య నాయుడుకు ఆలూరు నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ బి.విరుపాక్షి,పలువురు రాజకీయ నాయకులు స్వతంత్ర సేవా సంస్థల నాయకులు పూలమాలలు వేసి శాలువా కప్పి సన్మానించారు.

ఆత్మీయ వీడ్కోలు సన్మానం

విశాలాంధ్ర - గోనెగండ్ల :ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం లో ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ కు ఎంపీపీ నసీరుద్దీన్, మాజీ కో ఆప్షన్ సభ్యులు టీ కే బందేనావాజ్, ఈవోపిఆర్డి నాగేష్, ఏఓ బాబు, సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శుల, అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, ఎన్ ఆర్ జి ఎస్, ఆధికారులు, పాత్రికేయులు, అందరూ కలిసి పూలమాల , శాలువా కప్పి సన్మానాలు చేశారు.పలుశాఖల ఆధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఆయురారోగ్యాలు తో, కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని కోరారు.అలాగే గోనెగండ్ల మండలం లో మంచి పేరు ఎలా సంపాదించారో అలాగే అనంతపురం లో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని ఆశిస్తున్నామన్నారు. గోనెగండ్ల నుంచి ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అనంతపురం కు బదిలీ అయ్యారు.ఈ ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం లో సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శుల, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వీధి బాలల నిర్మూలనకై ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : వీధి బాలల దినోత్సవం సంధర్భంగా కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాస రావు, ప్రాజెక్ట్ డైరెక్టర్, ఐస్డిఎస్. వెంకటలక్ష్మమ్మ, డి.ఎస్.పి. ఐ. సుధాకర్ రెడ్డి, జిల్లా కమీషనర్ ఆఫ్ లేబర్ వెంకటేశ్వర్లు వారి ఆద్వర్యంలో, వీధి బాలలను గుర్తించడానికి ప్రత్యక్షంగా కదం కదిపారు.సంబంధిత శాఖ అధికారులు, డి.సి.పి.ఓ., మహిళా అభివృద్ధి,శిశు సంక్షేమం,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రాజెక్ట్ మేనేజర్, జాతీయ బాల శ్రమ ప్రాజెక్ట్, కర్నూలు, జిల్లా ప్రొబేషనరీ అధికారి, కౌన్సెలర్, చైల్డ్ లైన్ వారు, సివిల్ సొసైటీ వారు, పోలీసు, జువెనైల్ సంక్షేమం మొదలైన అధికారుల సహకారంతో కర్నూలు పట్టణంలో రెండు బృందాలుగా వెళ్ళి కొత్త బస్టాండ్, పాతబస్టాండ్, రాజ్ విహార్, ఎన్.ఆర్. పేట, రైల్వే స్టేషన్,వి.ఆర్.కాలనీ,1,2,3,4వ టౌన్ ఏరియాలలో తనిఖీలు నిర్వహించారు. జిల్లాను బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దాడానికి సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేయాలని చెప్పారు. ఆయా ప్రదేశాలలో ఉన్న 10 మంది వీధి బాలలను గుర్తించడం జరిగిందన్నారు. అనంతరము జిల్లా బాలల సంక్షేమ సమితి ముందు పిల్లలను,వారి కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహించారు,వారిని వారికుటుంబ సభ్యులను గుర్తించి వారి కుటుంబ సభ్యులతో కలపడం,వారు విద్యను అభ్యసించడం కోసం సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో సంబందిత శాఖవారందరూ పాల్గొనారు.

రెండవ రోజు కోనసాగిన ఏసీబీ విచారణ

విశాలాంధ్ర -గోనెగండ్ల : రెండవ రోజు హెచ్ కైరవాడి గ్రామంలో సచివాలయం వద్ద ఏసీబీ అధికారులు డీఎస్పీ వెంకట్రాది, ఏసీబీ తేజేశ్వర్, పట్టుబడ్డ వీఆర్వో రామకృష్ణ, తలారి మల్లేష్,లకు రెండవ రోజు కొనసాగించిన ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు.అలాగే హెచ్ కైరవాడి గ్రామంలో రైతులను సచివాలయం దగ్గర కు పిలిపించి ఏసీబీ అధికారులు విచారణ చేశారు.అలాగే తహశీల్దార్ వేణుగోపాల్ కు విచారించారు.

2002సంలో కూడా ఏసీబీ దాడులు :2002సంవత్సరంలో తహశీల్దార్ విక్రమ్ రెడ్డి కూడా ఏసీబీ వలలో దొరికిపోయారు.2007, 2008 ,సంలో కూడా వీఆర్వో స్వామి,ఆర్ ఐ ఈరన్న లకు కూడా ఏసీబీ అధికారులకు దొరికిపోయారు.ప్రసుత్తం హెచ్ కైరవాడి గ్రామంలో వీఆర్వో రామకృష్ణ, తలారి మల్లేష్ ఏసీబీ వలలో దొరికిపోయారు.ఇప్పటికైన గోనెగండ్ల రెవిన్యూ అధికారులు మారాలని గోనెగండ్ల మండల ప్రజలు కోరుతున్నారు.

అప్రెంటిస్ విధానంతో ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : 1982లో ప్రవేశ పెట్టినటువంటి స్పెషల్ టీచర్స్ పద్ధతిని తొలగించడానికి 1996 వరకు చేసిన పోరాటం ఫలితమే అప్రెంటిస్ రావడం జరిగిందని ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్, సోషల్ మీడియా కన్వీనర్ వీరచంద్ర యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ నాయుడు తెలియజేశారు. బుధవారం ఆర్ఆర్ లేబర్ కాలనీ మున్సిపల్ ఉన్నత పాఠశాల మైదానంలో వారు మీడియాతో మాట్లాడారు. అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేసుకోవడానికి 1996 నుండి 2011 వరకు నిరంతరం పోరాటాలు చేయడం జరిగిందని 2011 సెప్టెంబర్ 3,4,5 తేదీలలో ఆనాటి ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు కత్తి నరసింహారెడ్డి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడం జరిగిందని,ఎస్టియు అనేక ఉద్యమాల ఫలితంగానే 2012 డీఎస్సీలో అప్రెంటిస్ రద్దు చేస్తూ ఎంపికైన ఉపాధ్యాయులకు ఫుల్ స్కేల్ పే ఇస్తూ నోటిఫికేషన్ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పాలన

విధానంలో రివర్స్ పాలనకు అప్రెంటిస్ విధానము పున ప్రవేశపెట్టడం విడ్డూరంగా ఉందని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. అప్రెంటిస్ విధానము తీసుకురావడంతో ఉపాధ్యాయులకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందన్నారు. డీఎస్సీ 20వేల పోస్టులతో నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అప్రెంటిస్ విధానం రద్దు కొరకు ఎస్టీయు ఉపాధ్యాయ సంఘం పోరాటాలకు సిద్ధమవుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్టియు ఉపాధ్యాయులు గురు రాజా,గంగానాయక్,రాముడు, నగేష్,అయ్యరాజు ,శ్రీరాములు, పద్మవతమ్మ,ప్రమీలమ్మ తదితరులు ఉన్నారు.

బీసీలను ఆదుకుంటాం

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని అమలాపురం గ్రామం నందు జయహో బిసి కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బీసీలు ఎందులోనూ తక్కువ కాదు వాళ్లకంటూ ప్రత్యేక మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సారీ టిడిపి ప్రభుత్వం వస్తుంది బీసీలను ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు జెట్టీ వేణుగోపాల్, రాష్ట్ర సెల్ కార్పొరేషన్ తిరుపాల్ బాబు కురువ సాధికార సభ్యులు కురువ శివప్రసాద్, రాష్ట్ర కురువ సాధికార సభ్యులు కురువ మహానంది, లాస్ట్ కి ఇంకొకడు ఉన్నాడు మండల సర్వ అధ్యక్షులు శివ ప్రసాద్ రెడ్డి, లాయర్ గిరి రాజు,

లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమలాపురం గోకారి, జనసేన కార్యదర్శి శ్రీరాములు, సర్పంచ్ వెంకటాపురం, ఎం గంగావతి, శాలివాహన జిల్లా కన్వీనర్ దగ్గుపాటి శ్రీనివాస్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కాగుల శేషన్న, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు నాగార్జున యాదవ్, బీసీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వి మురళి, రాష్ట్ర గౌడ సాధికారక సభ్యులు రమేష్ గౌడ్, బీసీ నాయకులులింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

మేనిఫెస్టో పై ప్రజలకు అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత బూత్ ఇన్చార్జులు ,క్లస్టర్ ఇన్చార్జిల్ల దేనని టిడిపి రాష్ట్ర లీగల్ సేల్ కార్యదర్శి లాయర్ బాబు అన్నారు. సోమవారం జూపాడుబంగ్లా మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి బూత్ ఇన్చార్జీలు, యూనిట్ ఇన్చార్జులు, క్లస్టర్లకు టిడిపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పై వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి లాయర్ బాబు మాట్లాడుతూ టిడిపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రతి గడప గడపకు వెళ్లి మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను ప్రజలకు చదివి వినిపించాలని ఆయన తెలిపారు. బస్సు ప్రయాణం ,తల్లికి వందనం ,ఆడబిడ్డ నిధి, దీపం

పథకం, నిరుద్యోగ భృతి ,రైతులకు అన్నదాత ,ఇంటింటికి త్రాగునీరు, బీసీలకు రక్షణ చట్టం, పూర్ టు రీచ్ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఒక్కరు కష్టపడి పనిచేసి రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ వెంకటేశ్వర యాదవ్, టిడిపి నియోజకవర్గ తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ రవికుమార్ యాదవ్, నంద్యాల పార్లమెంటు టిడిపి అరగనైజింగ్ సెక్రెటరీ కడియం సంపత్ యాదవ్, పిక్కిలి శ్రీనివాసులు ,వేణుగోపాల్ రెడ్డి, శివరామిరెడ్డి సుధాకర్, కోట్ల ఆదినారాయణ రెడ్డి, రమణారెడ్డి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సౌదీ అరేబియా జెద్దా లో భారత కాన్సులర్ జనరల్ గా ఫహాద్ అహ్మాద్ సూరి

విశాలాంధ్ర - కర్నూలు : మొట్ట మొదటి సారిగా ఒక తెలుగు వారు మన రాష్ట్రానికి చెందిన కర్నూల్ పట్టణానికి చెందిన ఫహాద్ అహ్మాద్ సూరి కి అరబ్ దేశాలలో ప్రాముఖ్యత భావించే సౌదీ అరేబియా జెద్దా లో భారత కాన్సులర్ జనరల్ గా నియమితులైనందుకు సంతోషంగా ఉందని రాష్ట్ర ప్రజల తరపున రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆంధ్రప్రదేశ్ నాన్ ప్రెసిడెంట్ తెలుగు సొసైటీ ఏపీ ఎన్ఆర్టిఎస్ అధ్యక్షులు రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై సలహాదారులు మేడపాటి వెంకట్ ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు బుధవారంఆయన సమావేశంలో మాట్లాడుతూ గతంలో కువైట్ భారత రాయబార కార్యాలయంలో పని చేసేటప్పుడు మిషన్ వందే భారత్ లో కీలక పాత్ర పోషించి భారతీయులను అత్యవసర పరిస్థితుల్లో భారత్ కు తరలించడం లో కీలక పాత్ర పోషించిన వ్యక్తి ముఖ్యంగా కరోనా విపత్కర పరిస్థితుల్లో ఆక్సిజన్ నిల్వలను భారత్ కు తరలించడం లో ముఖ్య పాత్ర పోషించిన మహోన్నత వ్యక్తి, ఏపీఎన్ఆర్టిఎస్ కువైట్ కో ఆర్డినేటర్స్ కు సానుకూలంగా సహకరించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ మరోసారి రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రజలు, ప్రపంచ వ్యాప్తంగా

ఉన్న ఏపీఎన్ఆర్టిఎస్ కో ఆర్డినేటర్స్ తరపున హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏపీ ఎన్ఆర్టిఎస్ డైరెక్టర్ ఇలియాస్ బి.హెచ్ మాట్లాడుతూ నా కువైట్ ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ అవర్నెస్ క్యాంప్ సందర్భంగా విజిట్ చేసినప్పుడు ఫహాద్ అహ్మాద్ సూరి ని కలవడం జరిగింది. వారు ఎల్లప్పుడూ విదేశాలలో ఉన్న మన భారతీయులు ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లో ఉన్న మన తెలుగు వారి సమస్యలు గురించి పరిష్కరించేందుకు ఆలోచిస్తుంటారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో కువైట్ ప్రభుత్వం కువైట్ లో ఉన్న భారతీయులను ఇల్లీగల్ గ ఉన్న వారికి ఎటువంటి కేసులు లేకుండా ఇండియా వెళ్లి పోవచ్చు మరల తిరిగి వచ్చే దానికి అవకాశం కల్పించి అమ్నెస్టీ (క్షమాభిక్ష) పెట్టినప్పుడు అవుట్ పాస్పోర్ట్ తయారు చేసే విషయంలో ఏపీ ఎన్ఆర్టిఎస్ కువైట్ పూర్తి సహాయ సహకారాలు అందించారు. ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ జెద్దా లో ఉన్న మన తెలుగు వారికి కూడా, సౌదీ లో ఉండే ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ సభ్యులకు సహకారాలు అందించాలని మనవి చేశారు.

మున్సిపల్ కార్మికులకు 17 రోజుల సమ్మె వేతనాన్ని చెల్లించాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు 17 రోజుల సమ్మె వేతనాలు జీఓ నెంబర్ 17 ద్వారా వెంటనే చెల్లించాలని సిఐటియు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు గోవిందు రాముడు, ఏఐటీయూసీ ఐఎఫ్టియు డివిజన్ నాయకులు వీరేష్ ప్రసాద్ ఏపీ మున్సిపల్ వర్కర్స్ సంఘం నాయకులు ఇస్మాయిల్ నాగరాజు ప్రతాప్ ఎల్లప్ప డిమాండ్ చేశారు. బుధవారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి కి జీవో నెంబర్ 17 ద్వారా సమ్మె రోజుల వేతనాన్ని చెల్లించాలని వినతి పత్రాన్ని అందజేశారు. కనీస వేతనం 26,000 చెల్లించాలని గ్రాజిటీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని కార్మికులు సమ్మె ద్వారా సాధించుకున్న జీవో నెంబర్

12 ,17 లను అమలు చేయాలని కోరారు. సమ్మె కాలానికి బదులు డ్యూటీ చేయాలని నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునీంద్ర రాజ్ అహ్మద్ జిలాని రామాంజిని వీరేశు ఖాజావలి దేవిపుత్ర రాజారావు తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత లోక్ అదాలత్ పై అవగాహన శిబిరం

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. శ్రీనివాస రావు , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాస రావు , ప్రజా వినియోగ సేవల కోసం శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు ఎం. వెంకట హరినాథ్ న్యాయ సేవ సదన్ నందు అన్ని శాఖల అధికారులకు చట్టపరమైన అవగాహన శిబిరం నిర్వహించారు. కర్నూలులోని జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న ఈ శాశ్వత లోక్ అదాలత్ కు ప్రస్తుతం రిటైర్డ్ న్యాయమూర్తి ఎం.వెంకట హరినాథ్ చైర్మన్ గా వ్యవహరిస్తునారు. ఇద్దరు వ్యక్తుల మధ్య వివాదం (ఏ ఇతర కోర్టులో పెండింగ్ లేని) కలిగి వున్న వారందరికి ఎలాంటి కోర్ట్ ఖర్చులు లేకుండా సత్వర న్యాయం అందించే ఉద్దేశ్యం తో ఏర్పాటు చేయబడిన వ్యవస్థ పర్మనెంట్ లోక్ అదాలత్. ఇది రాష్ట్ర హై కోర్ట్ అధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక చట్టం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడిందన్నారు. పూర్తి వివరాలకు కర్నూల్లోని జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న పర్మనెంట్ లోక్ అదాలత్ కార్యాలయం (న్యాయ సేవ సదన్ యొక్క ఫస్ట్ ఫ్లోర్) వారిని సంప్రదించాలి.

క్రైస్తవుల హక్కులను పోరాడి సాధించుకుంటాం

విశాలాంధ్ర - కర్నూలు : రాష్ట్రంలో గత, ప్రస్తుత ప్రభుత్వాలు క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని తమ హక్కులను పోరాడి సాధించు కుంటామని ఏపీ క్రైస్తవ హక్కుల సమితి రాష్ట్ర కన్వీనర్ కె.హవిలాన్ బాబు అన్నారు. బుధవారం క్రైస్తవుల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ హక్కుల సమితి ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని రాజ్ విహార్ సెంటర్ లోని అంబేద్కర్ భవన్ నుంచి ర్యాలీగా కలెక్టరేట్ వరకు చేరుకొని కలెక్టరేట్ గేట్ వద్ద మహా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సమితి కన్వీనర్ కె.హవిలాన్ బాబు,కో కన్వీనర్లు ఎస్ జయకాంత్ లు మాట్లాడుతూ దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చుతామని కాంగ్రెస్ టిడిపి ప్రభుత్వాలు తీవ్ర అన్యాయం చేశాయని విమర్శించారు. తమ ఓట్లతో గెలిచే ప్రభుత్వాలు తమన్నా నిర్లక్ష్యం చేస్తున్నాను ఎన్నికలు వారికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో సమితి నాయకులు పులిజేకబ్, ఏవైఎన్ బాబు, గున్న మార్క్, గ్లోరీ ప్రకాష్, సుందర రాజు, దేవిడ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ప్రముఖులు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని ఎర్రగుడి గ్రామంలో జరిగిన దూదేకుల దస్తగిరి కుమార్తె వివాహ వేడుకల్లో బుధవారం ప్రముఖులు పాల్గొన్నారు. బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వైఎస్ఆర్సిపి వర్కింగ్ ప్రెసిడెంట్ లాయర్ మహేశ్వర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఎస్వీ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచ్ కంబగిరి స్వామి తదితరులు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.అంతకు ముందు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కాటసాని,జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల తదితరులకు వైఎస్ఆర్సిపి నాయకులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.

మృతికి నివాళులర్పించిన బీసీ ఇందిరమ్మ

విశాలాంధ్ర - బనగానపల్లె : మండలం పరిధిలోని నందివర్గం గ్రామంలో వృద్ధాప్యంతో టీడీపీ సీనియర్ నాయకుడు గాండ్ల పెద్ద ఈశ్వర్య (82 సం) మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బీసీ ఇందిరమ్మ వారి గ్రామం చేరుకుని భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢా సానుభూతి తెలిపారు.

నక్క రామస్వామి యాదవ్ మృతి

విశాలాంధ్ర - బనగానపల్లె : యాదవ సంఘం నాయకులు నక్క రామస్వామి యాదవ్ మృతి యాదవ సంఘానికి తీరని లోటు అని అఖిలభారత యాదవ మహాసభ బనగానపల్లె నియోజకవర్గ కన్వీనర్ జి మద్దయ్య యాదవ్ ,మండల అధ్యక్షులు నట్టల గణ మద్దిలేటి యాదవ్ లు పేర్కొన్నారు. బుధవారంబనగానపల్లె మండలం చెర్ల కొత్తూరు గ్రామానికి చెందిన యాదవ సంఘం నాయకులు నక్క రామస్వామి యాదవ్ గుండెపోటుతో మృతి చెందారు. రామస్వామి యాదవ్ మృతదేహానికి అఖిలభారత యాదవ మహాసభ బనగానపల్లె నియోజకవర్గం కన్వీనర్ జి మద్దయ్య యాదవ్, బనగానపల్లె మండల అధ్యక్షులు నట్టల గణ మద్దిలేటి యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి రాళ్ల కొత్తూరు శంకర్ యాదవ్, క్రిష్ణగిరి మాజీ సర్పంచ్ పర్లపాటి నాగ శేషుడు యాదవ్, నాయకులు వేములపాడు సుధాకర్ యాదవ్, కటికవానికుంట బాలరాజు యాదవ్, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

పోలీసు డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర - కర్నూల్ జిల్లా పరిషత్ : బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ పోలీసు డైరీ ను ఆవిష్కరించారు. పోలీసులకు సంబంధించి సమగ్ర సమాచారం కలిగి ఉన్న ఈ పోలీసు డైరీ రోజువారీ దైనందిన కార్యకలాపాలలో పోలీసు సిబ్బందికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పోలీసు డైరీ - 2024 తయారీకి కృషి చేసిన అందరికీ అభినందనలు తెలియజేశారు. జిల్లా పోలీసుల సంక్షేమానికి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతామని,అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీసు డైరీలో ఉన్న సమాచారం మేరకు తమ నియమావళిని తెలుసుకుని సిబ్బంది అందరూ సక్రమముగా విధులు నిర్వర్తించాలన్నారు. జిల్లాకు, పోలీసు శాఖకు మంచి పేరు తేవాలని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ సిఐలు నాగరాజ్ యాదవ్, శ్రీనివాస రెడ్డి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, కార్యనిర్వహక సభ్యుడు ఖాజా బంద, పోలీసు హౌసింగ్ సోసైటి అధ్యక్షులు రఘురాముడు పాల్గొన్నారు.

స్పెషల్ బ్రాంచ్ ఎస్సై పదవీ విరమణ

విశాలాంధ్ర కర్నూల్ జిల్లా పరిషత్ : సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పదవి విరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ అన్నారు. ఈ సంధర్భంగా బుధవారం పదవి వీరమణ పొందిన కర్నూలు స్పెషల్ బ్రాంచ్ ఎస్సై గా పని చేస్తున్న ఎల్.రఘు రామయ్య ని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. పోలీసుశాఖకు వారు అందించిన సేవలను జిల్లా ఎస్పీ గారు కొనియాడారు. కుటుంబ సభ్యులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీని సంప్రదించవచ్చున్నారు.కుటుంబాలతో సంతోషంగా గడపాలన్నారు. ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈయన ప్యాపిలి మండలం, జలదుర్గం గ్రామం. ఈయన 1987 లో కానిస్టేబుల్ హోదాలో పోలీసు శాఖలో చేరి 2020 అక్టోబర్ లో ఎస్సై గా పదోన్నతి పొందారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ సిఐలు నాగరాజ్ యాదవ్, శ్రీనివాస రెడ్డి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, కార్యనిర్వహక సభ్యుడు ఖాజా బంద, పోలీసు హౌసింగ్ సోసైటి అధ్యక్షులు రఘురాముడు పాల్గొన్నారు.